# కర్నూలు | నంద్యాల వార్త

15 జూన్, 2024 శనివారం పేజీలు 4


## రక్తదాన శిబిరాల నిర్వాహకులకు అవార్డులు ప్రదానం చేసిన కలెక్టర్



**బనగానపల్లె ,జూన్ 14, ప్రభాతవార్త:** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో రక్తదాన శిబిరాలను నిర్వహించే నిర్వాహకులకు కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన అవార్డులను ప్రదానం చేశారు. శుక్రవారం కర్నూలులో రెడ్‌క్రాస్ సొసైటీ వారు నిర్వహించిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన, కర్నూలు ప్రభుత్వాసుపత్రి డాక్టర్ ప్రభాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన నందన చక్రవర్తి సేవా సమితి సెక్రటరీ పి.బి.గణేష్ యాదవ్ కలెక్టర్ సృజన చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గణేష్ యాదవ్ శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతుల ఉత్సవాలు మరియు శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి పుట్టిన రోజు సంవత్సరానికి రెండు పర్యాయాలు గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తుంటారు. ఇందుకుగాను తాను కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు గణేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ సి.జి.గోవిందరెడ్డి, శ్రీనివాసులు, రఘునాథ్‌రెడ్డి, వనం మహేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె రోడ్లకు.. మహార్ధశ..!

**- నెరవేరనున్న చిరకాల రింగ్‌రోడ్డు నిర్మాణ కల**



**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధిః** బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో కీలకమైన ఆర్ అండ్ బి శాఖ మంత్రిత్వశాఖ పదవి అలంకరించడంతో బనగానపల్లె ప్రాంతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల దుస్థితి పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు అయిన తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరు గుంతలమయమై అస్తవ్యస్తంగా ఉన్నరోడ్ల దుస్థితి బాగుపడే అవకాశం కోసం ఎదరుచుస్తున్నారు. ఈనేపథ్యంలో ఈనెల నూతన సిఎం చంద్రబాబు నేతృత్వంలో పూర్తిస్థాయిలో మంత్రి వర్గం ఏర్పాటు కావడం ఆయన క్యాబినెట్‌లో మంత్రిపదవి దక్కించుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి కీలకమైన ఆర్ అండ్ బి మంత్రిత్వశాఖ దక్కడంతో అందరి చూపు ఆశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిపై పడింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితి బాగోగులు పక్కనపెడితే బనగానపల్లె ప్రాంత రోడ్లకు మహార్ధశ పట్టనుందని స్థానికులు అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బనగానపల్లెలో ట్రాఫిక్ సమస్య తీరేంందుకు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శ్రీకారం చుట్టిన రింగ్‌రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభానికి నోచుకొని పూర్తి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని భావిస్తున్నారు. పసుపల నుంచి బనగానపల్లె మీదుగా గోస్పాడు వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి వెడల్పు బనగానపల్లె నుంచి కొలిమిగుండ్ల వరకు వున్న ఆర్ అండ్ బి రహదారి బనగానపల్లె నుండి పాణ్యం రహదారి, కోవెలకుంట్ల నుంచి నొస్సం రోడ్డు, బనగానపల్లె, కోవెలకుంట్లలో పాడుబడిన ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ మళ్లీ పునఃనిర్మాణం వంటి పనులు చురుగ్గా జరుగుతాయని ఈప్రాంత ప్రజలు అశిస్తున్నారు.

## టీజీ భరత్ విజయోత్సవ.. ర్యాలీ..!





**కర్నూలు హాస్పిటల్, జూన్ 14, ప్రభాతవార్తః** కర్నూలు సిటిలోకి టీజీ భరత్ మంత్రి పదవి ప్రమాణస్వీకారం ముగించుకొని మొదటి సారిగా కర్నూలుకు వస్తున్న సందర్భంగా విజయోత్సవ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈర్యాలీ సుంకేసుల రోడ్డు నుండి ప్రారంభమయి సెయింట్ జోషఫ్ కళాశాల వద్ద సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయింది. జిల్లాలోని ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అడుగడుగునా టీజీకి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం పార్టీకి చేరుకున్నారు. ఈర్యాలీలో భరత్‌తో పాటు కొత్త ఎమ్మెల్యేలు శాంబాబు, దస్తగిరి, ఎంపీ పంచలింగాల నాగరాజు, జిల్లా పార్టీ ప్రసిడెంట్ తిక్కారెడ్డి, రాష్ట్ర పార్టీ నుంచి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, బిటి నాయుడు, ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, మరికొంత మంది నాయకులు పాల్గొన్నారు. సింగారెడ్డి మాట్లాడుతూ ఈరోజు శుభదినం డిజె కుటుంబం నుంచి మొట్టమొదటి సారి విజయం సాధించి న టీజీ భరత్‌కు స్వాగతం అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మొదటిసారి మాట్లాడుతున్న పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలుగుదేశం పార్టీ దేవాలయం సంపాదించి మొదటిసారిగా పార్టీ అఫీసుకు వచ్చి పోవాలని, నేనుకూడ మొదటిసారిగా ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. నామీద నమ్మకం చంద్రబాబు నాయుడు నాకు మంత్రి ఇవ్వడం నాకు చాల ఆనందంగా ఉందన్నారు. దేవతలకు కూడ వర్షం ద్వారా ఆశీర్వదించారని జనసేన, బిజెపి వారు కూడ నాకు స్వాగతం పలికినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఐదు సంవత్సరాల్లో కరూ ్నలును మరో గుజరాత్‌గా ఇండస్ట్రీయల్ రావడానికి అనువుగా మారుస్తానని తెలియజేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ డెవలప్‌మెంట్స్ యూనిట్ ఏవిధంగానైనా ఇండస్ట్రీయల్‌ను పెంచుతానని తెలిపారు. చివరగా వైసీపీ ప్రభుత్వం కంటే మంచిగా ప్రభుత్వాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## రాష్ట్ర న్యాయశాఖ, ముస్లీంమైనార్టిసంక్షేమ శాఖ మంత్రిగా ఫరూక్



**నంద్యాల,జూన్ 14, ప్రభాతవార్తప్రతినిది** నంద్యాల శాసన సభ్యులు యన్‌యండి ఫరూక్‌ను న్యాయశాఖ, ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులు అయ్యారు. ఈయన పోటీ చేసి గెలిస్తే చాలు ఏపుడైన మంత్రి పదవి తప్పక రిజర్వు అవుతుంది. 20సంవత్సరాల తర్వాత ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన ఈయన బారీ మెజారీటతో విజయం సాదించారకు. గతంలో యన్‌టిరామారావు పిరియడ్ చెక్కర శాఖ, మంత్రి అటు తర్వాత మైనార్టి శాఖ అటు తరా ్వత డిప్యుటి స్పీకరు అటు తర్వాత మండల చైర్మన్‌గా అరోగ్యశాఖ మంత్రిగా పని చేశారు ఇక్కడున్న కారణలతో ప్రత్యక్ష రాజకీయాల్లో 20సంవత్సరాల పాటు పోటీ చేయ ్యక ఈ సార్వత్రిక ఎన్నికల్లో పార్టి టికెట్టు కేటాయించడము నంద్యాలో 11952 ఒట్ల మెజార్టీ సాదించి తిరిగటి రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు సాదించి నేడు నంద్యాలకు రావడముతో అయన అబిమానులు బారీగా స్వాగతము పలికారు.

## అడకత్తెరలో..
## సిమెంట్‌నగర్ విద్యార్థులు..!

- అత్యాశతో పాఠశాలను ఎత్తేసేందుకు యాజమాన్యం పన్నాగం
- ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి జోక్యంతో తాత్కాలిక నిలుపుదల
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు



**బేతంచెర్ల ,జూన్ 14, ప్రభాతవార్త:** ప్రముఖ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పిల్లల కోసం గత యాభై సంవత్సరాల క్రితం ఏర్పాటైన పాణ్యం సిమెంట్స్ పాఠశాలలు ఎత్తివేసేందుకు అత్యాశతో ఫ్యాక్టరీ యాజమాన్యం పన్నాగం పన్నడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలకు లోనయ్యారు. సమాచారం అందుకున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి విద్యాశాఖ అధికారులతో మాట్లాడి తాత్కాలికంగా నిలుపుదల చేశారు. దాదాపుగా 70 సంవత్సరాల క్రితం నిర్మితమైన పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో వందలాది కుటుంబాల కార్మికులు పనిచేస్తుండేవారు. వారి కోసం ఒక గ్రామమే ఏర్పాటైంది. ఫ్యాక్టరీ నిర్మాణం కోసం అప్పటి యాజమాన్యం ప్రభుత్వం ద్వారా వందల ఎకరాల భూమిని దాదాపు 99 ఏళ్ల లీజు రూపంలో అనుమతి పొందింది. ఇందులో భాగంగా కార్మికుల పిల్లలకు చక్కటి విద్యను అందించేందుకు అత్యంత ఆహ్లాదకరమైన, ధృఢమైన పాఠశాలల సముదాయంతోపాటు జూనియర్ కళాశాలను సైతం నిర్మించడం జరిగింది. ఇటీవల ప్రభుత్వాలు ఎయిడెడ్ పాఠశాలలను తమకు స్వాధీనపర చడమా లేదంటే తాము వేతనం చెల్లించే ఉపాధ్యాయులను తాము స్వాధీనం చేసుకోవడమో జరుగు తుందని రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా గత పాణ్యం సిమెంట్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం పాఠశాలలను ప్రభుత్వానికి స్వాధీనం చేసినట్లు తెలుస్తుంది. అయితే ఎన్నో ఒడిదు డుకుల మధ్య పాణ్యం సిమెంట్స్ ఫా ్యక్టరీ ఇటీవల పున:ప్రారంభం కావడం జరిగింది. నూతనంగా పున:ప్రారంభం చేసిన యాజమాన్యం సంబంధిత పాఠశాల స్థలం, భవనం తమకే దక్కేలాగా ప్రత్యేక జీవోను ప్రభుత్వం ద్వారా విడుదల చేయించుకున్నట్లు తెలుస్తుంది. దీంతో అధికారులు పాఠశాలల జూన్ 13వతేది ప్రారంభంకాగానే విద్యార్థులు ఇతర పాఠశాలల్లో చేరాలని వారికి అనుకూలమైన పాఠశాలల వివరాలు తెలపాలని తల్లిదండ్రులకు, విద్యార్థులకు సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు, విద్యార్థులు తలలు పట్టుకున్నారు. సమాచారం అందుకున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులతో మంతనాలు జరపడం జరిగింది. విద్యార్థులకు సంబంధించిన విషయమని దీని పై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి యధావిధిగా అదే పాఠశాలలోనే కొనసాగేలాగా జీవోలను రద్దు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఏది ఏమైనా అధికారులు విద్యార్థుల తల్లిదండ్రుల పై ఒత్తిడి తేవడం పట్ల విమర్శలు వెల్తువెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో నాడు నేడు పేరుతో పాఠశాలలను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దడంతో పాటు పేద విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయి విద్యను అందిస్తున్నామని ప్రగాల్భాలు పలికి ఇప్పుడు ఉన్న పాఠశాలలను తొలగించడమేంటని సిమెంట్‌నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం నుండి ఎటు ఉన్నత పాఠశాలలకు వెళ్లాలన్నా కనీసం 15 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి ఉంటుందని దీని పై ప్రభుత్వం, పాలకులు పునరాలోచించి సిమెంట్‌నగర్ లోని విద్యార్థులకు శాశ్వతమైన పరిష్కారం చూపించేలా పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## మండల డివిజన్‌స్థాయిలోను..
## రక్తదాన శిబిరాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**- జిల్లా కలెక్టరు డా.జి.సృజన**



**కర్నూలు, జూన్ 14, ప్రభాతవార్తః** మండల డివిజన్‌స్థాయిలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు, రెడ్ క్రాస్ సొసైటి వారికి జిల్లా కలెక్టరు డా.జి.సృజన సూచించారు. శుక్రవారం స్థానిక రెడ్‌క్రాస్ సొసైటి అవరణలో ప్రపంచ రక్తదాన దినోత ్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో వైద్య మరియు ఆరోగ్యశాఖ వారితో కలిసి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రపంచ రక్తదాన దినోత ్సవం చాల ముఖ్యమైన రోజుని ఆరోజు రక్తదానం గురించి ఎంతో మందికి అవగాహన కల్పించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టరు పేర్కొన్నారు. యువతీ యువకులు అందరు రక్తదానం మీద ఎటువంటి అపోహాలు పెట్టుకోకుండా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కలెక్టరు పిలుపునిచ్చారు. చాల మంది యువతీ యువకులు రక్తదానం మీద అవగాహన లేకపోవడం కొన్ని అపోహాలు ఉండడం వల్ల రక్తదానం చేసేందుకు వెనుకాడుతున్నారన్నారు. అటువంటి అపోహాలు విడనాడి రక్తదానం చేసి రక్తదాతలుగా ఉండడంతో పాటు ఇతరులుకు జీవితాన్ని ఇచ్చిన వారుగా కూడ అవుతారని కలెక్టరు పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ డా.కెజి గోవిందరెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. భారతదేశంలో ప్రతి సంవత ్సరం 5 కోట్ల బ్లడ్ బ్యాగ్‌లు అవసరం ఉంటే కేవలం 3.5 కోట్ల బ్లడ్ బ్యాగ్‌లను మాత్రమే ఇవ్వగలుగుతున్నామని, అవసరమైన వారందరికి రక్తాన్ని అందించడానికి ప్రతిఒక్కరు ప్రయత్నించాలని ఇది భారతదేశం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల లక్ష్యమన్నారు. అనంతరం రక్తదాన కార్యక్రమాన్ని ప్రొత్సహించిన వారికి కలెక్టరు మెమోంటోలు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, డిఎంహెచ్‌ఓ డా.ప్రవీణ్ కుమార్, డ్వామా పిడి అమర్నాధ్‌రెడ్డి, అదనపు డిఎంహెచ్‌ఓ డా.భాస్కర్, రెడ్‌క్రాస్ సొసైటి కర్నూలు డ్రిస్టిక్ బ్రాంచ్ ట్రెజరర్ రఘునాధ్‌రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ మెంబర్లు అరుణ, మధుసూధన, ప్రభాకర్‌రెడ్డి, నరసింహా,భీమా శంకర్‌రెడ్డి,ఎంజె బాబురాజు, కెవి సుబ్బారెడ్డి, మీనాక్షీ, సెక్రెటరీ వెంకట కృష్ణుడు, మెడికల్ అఫీసర్లు కుమారస్వామిరెడ్డి, రామచంద్రరావు, డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహ స్వామి తిరుచ్చి ఉత్సవం..



**బేతంచెర్ల ,జూన్ 14, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నందు శుక్రవారం స్వామిఅమ్మవార్ల తిరుచ్చి ఉత్సవాన్ని ప్రధాన అర్చకులు మద్దిలే టిస్వామి, వేదపండితులు, ఈవో రామాంజనేయులు పర్యవేక్షణలో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం మంగళవాయిద్యాల మధ్య ఆలయ మాడ వీధుల గుండా స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించడం జరిగింది. భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకుని తన్మయులయ్యారు.












## బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోండి

**- జిల్లా కలెక్టరు, డా.కె శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**



**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధిః** ఈనెల 17న బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు మత సామరస్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరు ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డితో కలిసి పీస్ కమిటీ సభ్యులు ముస్లీం మత పెద్దలతో శాంతియుత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ముస్లీం సోదరులు బ క్రీద్ పండుగను శాంతియుతంగా ఆనందోత్సవాలతో నిర్వహించుకొని మతసామరస్యానికి పాటుపడాలని పేర్కొన్నారు. నంద్యాల జామియా మసీదు, నూనెపల్లె జామియా మసీదు ప్రతి ఈద్గా వద్ద పారిశుద్ద్య చర్యలు ముమ్మరంగా చేయడంతో పాటు అవసరమైన మేరకు నీటి సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కమిషనరును అదేశించారు. ఈనెల 17వ తేది ఉదయం 11 గంటల వరకు సంబంధిత ప్రార్థన పరిసర ప్రాంతాల్లో చెత్త కుండి వాహనాలు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. జంతు వధశాల నందు వచ్చే వేస్ట్‌ను దూరంగా చేరవేసేందుకు ఎప్పటికప్పుడు పారిశుద్ద్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను అదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలలో జంతువుల రవాణా నియంత్రణకు తగుచర్యలు తీసుకోవాలని ఉప రవాణా అధికారిని కలెక్టరు అదేశించారు. జంతు వధశాలల వద్ద అవసరమైన మేరకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బక్రీద్ పండుగ విజయవంతంగా నిర్వహించుకునేందుకు ముస్లీం మతపెద్దలు కోరిన మేరకు అందరితో సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని మైనార్టీ సంక్షేమ అధికారులను కలెక్టరు అదేశించారు. బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని ప్రభుత్వం గోవధను నిషేధించిందని తెలిపారు.జిల్లాఎస్పీ కె రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా మతపరమైన సున్నితమైన ప్రాంతమని ఎలాంటి అల్లర్లు గొడవలకు తావు ఇవ్వకుండా ప్రశాంతవాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లీం మత పెద్దలకు సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక శ్రద్ధతీసుకుంటామన్నారు. అన్ని ముఖ్యమైన కూడలి ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లు చేస్తున ్నట్లు కలెక్టరు, ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్త ఏమైనా వస్తే నమ్మవద్దని కోరారు. చిన్న సంఘటన జరిగినా పోలీసులకు, అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈసమావేశంలో డిఆర్వో ఎపద్మజ, నంద్యాల ఆర్డీఓ మల్లిఖార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనరు నిరంజన్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి మురలీకృష్ణ, పీస్ కమిటీ సభ్యులు అబ్దుల్ కలాం, అబులైజ్ అక్బర్ బాష, ప్రహ్లాద తదితర అధికారులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలకు 48 వేల ధరఖాస్తులు....

### - సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రకటన జారీ

**నంద్యాల విద్య, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జియూకేటి) పరిధిలోని 4 ట్రిపుల్ ఐటిలకు సంబంధించిన అడ్మిషన్లలో భాగంగా జూన్ 11 వరకు 48 వేల మంది ధరఖాస్తులు అభ్యర్థులు దాఖలు చేసుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో 2024-25 అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి నోటిఫికేషన్ ఆర్జీయూకేటి ఉన్నతాధికారులు మే 6న విడుదల చేశారు. జూన్ 8 నుంచి అన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తులకు జూన్ 25వ తేది సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంది. ఇంతవరకు 4 ట్రిపుల్ ఐటిల్లో కలిసి 4 వేల సీట్లతో పాటు ఈడబ్ల్యుఎస్ కింద మరో 400 సీట్లు ఉన్నాయి. మొత్తం 4,400 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. 10వ తరతగతిలో అధిక మార్కులు సాధించినవారికి రిజర్వేషన్ అనుసరించి ట్రిపుల్ ఐటిల్లో సీట్లు భర్తీచేస్తారు. ధరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసేనాటికి 50 వేల మందికి పైగా విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు. జూలై 1 నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సీటు కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రత్యేక కేటగిరి అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జూలై 1 నుంచి నిర్వహించనున్నారు. సైనిక ఉద్యోగుల పిల్లలకు జూలై 1 నుంచి 3 వరకు క్రీడా కోటా అభ్యర్థులకు జూలై 3 నుంచి 6వ తేది వరకు, దివ్యాంగుల కోటా అభ్యర్థులకు జూలై 3న భారత్ సౌ ్కట్స్ అండ్ గైడ్స్ కోటా అభ్యర్థులకు జూలై 2, 3 తేదిల్లో ఎన్‌సిసి కోటా అభ్యర్థులకు, జూలై 3 నుంచి 5వ తేది వరకు పరిశీలించనున్నట్లు ట్రిపుల్ ఐటి అధికార వర్గాలు తెలిపాయి. జూలై 11 ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామన్నారు. ఈనెల 22, 23 తేదిల్లో న్యూజివీడు, ఇడుపులపాయ, ట్రిపుల్ ఐటిల్లో 24, 25 తేదిల్లో ఒంగోలు ట్రిపుల్ ఐటిల్లో, 26, 27 తేదిల్లో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో ఎంపికయిన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

## రక్తదానము ప్రాణదానము కంటే మిన్న

**నంద్యాల, జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి**

నేటి సమాజములో రక్తదానము ప్రాణదానము కంటే మిన్నని నంద్యాలమూడవ అదరపు జిల్లా జడ్జి పివాసు, స్పెషల్ మెజిస్టేట యేసురత్నము,సీనియర్ సివిల జడ్జి రాదారాని, సెకండు అడిషనల్ సీనియర్ సివిల జడ్జి కిరన్‌కుమారు, జూనియర్ సివిల జడ్జి అదినారాయణలు అన్నారు.శుక్రవారము నంద్యాల బార్ అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శులు రావినూతలదుర్గాప్రసాదు,భూపానివెంకటేశ్వర్లు నేతృత్వంలో రక్తదా శిబిరము నిర్వహించారు.ఈ శిభిరములో జిల్లా జడ్జిలు, స్పెషల్ .అదనపు, సివిల్, జూనియర్ జడ్జిలు పాల్గొన్నారు.ఈసందర్బమగూ వారు మాట్లాడుతూ సమాజములో మీరు ఇచ్చే ఒక రక్తపు బిందువు మరోకరికి ప్రాణ వాయువుగా మారుతుందని చెప్పారు. అందుకే ప్రాణ దానము కంటే రక్తదానము చాలా గొప్పదని వారు చెప్పారు.అందుకే ప్రి ఒక్కరు సామాజిక బాద్యత, మానవతా దృర్పదముతో రక్తదానము చేయాలన్నారు. ఈ రోజు ముఖ్యంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవముసందర్భమగూ రెడ్ క్రాస్ అద్వర్యలో రక్తదానము చేస్తున్న న్యాయవాదులందరిక దన్యవాదలు చెప్పారు., విశిష్ట అతిదులుడాక్టరు వసుద మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానము చేయాలని తమ దగ్గరకు వచ్చే పేషంట ్కి తమ బందువులకు వాళ్లే ఇచ్చేలాఅవగామన కల్పిస్తున్నామని ఈ రోజు రక్తదాన శిబిరములో రక్తదానము చేసిన న్యాయవాదులందరికి కృతజ్ఞతలు అలాగే రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలుజిల్లా్లలో అందిస్తున్నామిన 1901కార్లలాండ్ స్టినర్ అనే శాస్త్రవేత్త రక్త యొక్క వర్గాలను పరిశోదన చేసి నిర్దారించారన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు ప్లేట్లు పంపిణీ చేసిన ఎస్ఐ వెంకటశేషయ్య

**మిడుతూరు, జూన్14, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మిడుతూరులోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల కర్నూలు సంఘం మాజీ అధ్యక్షులు, నంద్యాల టూటౌన్ ఎస్ఐ వెంకటశేషయ్య భోజన సదుపాయం కోసం 100 ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా అందజేశారు. అంగన్‌వాడీ సెంటర్‌లలో పిల్లలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు మంచి భోజనం వసతి సౌకర్యం కోసం ప్లేట్లు, గ్లాసులు అందజేసినట్లు ఎస్ఐ చెప్పారు. గతంలో కూడా అంగన్‌వాడీ సెంటర్‌లకు అవసరమైన చాపలు, ఇతర వస్తువులు కూడా అందజేసి ఎస్ఐ తన దాత గుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐని అంగన్‌వాడీ టీచర్లు శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకాదేవి, టీచర్లు గంగమ్మ,శారద, రాధిక, తిరుపతమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీ,ఏపీ మోడల్ స్కూలులలో దోమల నివారణ మందు పిచికారి చేస్తున్న దృశ్యం

**గోనెగండ్ల జూన్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీబీవీ స్కూల్,గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గర ఉన్న మోడల్ స్కూల్ నందు శుక్రవారం స్కూలు హాస్టల్స్ లో దోమల నివారణకై డిడిటి 50శాతం మందును ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థులు జ్వరాల బారిన పడకుండా ఉండటానికి స్ప్రేయింగ్ చేయించడం జరిగిందని సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీ హాస్టల్స్,ఏపీ మోడల్ స్కూల్ నందు సీజనల్ వ్యాధులు మొదలవుతున్నాయని దోమల నివారణ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ హనుమంతు,ఎంపిహెచ్ఎస్ పరమేష్,ఆశాలు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో న్యాయవాదుల హర్షం

**బనగానపల్లె ,జూన్ 14, ప్రభాతవార్త:**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులను మోసం చేసే వారి భూమి పై హక్కు లేకుండా కుట్రపూరితంగా అమలు చేయాలనుకున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రద్దు చేయడం హర్షణీయమని నంద్యాల జిల్లా బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు పేర్కొన్నారు. శుక్రవారం వారు స్థానిక కోర్టు వెలుపల టీడీపీ ప్రభుత్వం తీసుకున్న రద్దు నిర్ణయం పై బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు జడ్.కృష్ణా రెడ్డి, కె.నరసింహారెడ్డి, టి.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు సీఎం చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలుపుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గతంలో ఉద్యమం చేపట్టామని న్యాయవాదులు తెలిపారు. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన అనంతరం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై రెండో సంతకం చేశారని వారు సీఎం చంద్రబాబుకు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులను అడ్డంపెట్టుకుని ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రయత్నించారని న్యాయవాదులు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఐదు సంతకాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు నిర్ణయం తీసుకోవడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 50వేల మంది న్యాయవాదులు, రైతుల ఉమ్మడి విజయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి.వెంకటేశం, శ్రీనివాసమూర్తి, ప్రశాంత్‌రెడ్డి, ఎం.రఘురామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, రాజశేఖర్, లాయర్ బాబు, కె.నరసింహారెడ్డి, నాగేంద్రరెడ్డి, తప్పెట శ్రీను, జునైద్ బాషా, ముబషర్ ఉసేన్, విక్రమ్, హరికృష్ణారెడ్డి, భాస్కర్, కమల్ తేజారెడ్డి, శివరామ్, సుదర్శన్‌లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బనగానపల్లె , జూన్ 14, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ, పరిసర గ్రామాల్లో నేడు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. మూడవ శనివారం కావడం తో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బనగానపల్లె సబ్‌స్టేషన్, పాతపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని పనుల నిమిత్తం మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి

**ఆత్మకూరు జూన్14,ప్రభాతవార్త:** విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇస్పాహేట ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్ఎండి గౌస్ ఆజం, ప్రధానోపాధ్యాయులు హుసేన్‌బాషు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 6వవార్డు ఇస్పాహేట ఎంపిపిఎస్ ఉర్దూ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తుందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.మహెబుబ్, సయ్యద్ మునీర్, షేక్.ఉస్మాన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే..

**-పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపండి.. -మంత్రాలయం సీడీపీవో నాగమణి పిలుపు..**

**కోసిగి, జూన్ 14, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు తమ పిల్లలను పంపించి పోషకాలతో కూడిన ఆహారంతో పాటు చదువుకు అవసరమైన పునాదివేసేందుకు ప్రతి తల్లి తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసీడీఎస్ మంత్రాలయం ప్రాజెక్ట్‌సీడీపీవో నాగమణి పిలుపు నిచ్చారు. శుక్రవారం కోసిగి పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన రెండోసెక్టర్ సూపర్‌వైజర్ కాత్యాయిని అధ్యక్షతన ప్రత్యేక గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు.. పిల్లలు అంగన్‌వాడీకేంద్రం నుంచి ఆయా లబ్ధిదారులకు, వారి పిల్లలను సమావేశ పరిచి గత సంవత్సరంలో పిల్లలు అంగన్‌వాడీ కేంద్రంలో ఏమి నేర్చుకున్నారో.. వారి పెరుగుదలలు ఎలా సహాయ పడింది.. అనే విషయం కోసం ఆయా పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని సీడీపీవో నాగమణి పిల్లల తల్లులతో మాట్లాడారు..ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రంలో చదివినపిల్లలు ప్రాథమిక పాఠశాలలలో చేర్పించడం కోసం తల్లిదండ్రులు ఏ విధంగా చేర్పించాలో వారికి సలహాలు ఇచ్చారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వేచ్ఛా వాతావరణంలో పిల్లలకు విద్యను అందించడంతో పాటు గర్భంలో నుండి పిల్లలకు సేవలందిస్తూ పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల వరకు సేవలతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ ప్రభుత్వపాఠశాలలో విద్యకు ప్రాధాన్యతను తెలియజేస్తూ.. అనంతరం విద్యార్థులకు 1వ తరగతిలో అర్హత పొందిన పిల్లలకుప్రమాణపత్రాలను తల్లుల సమక్షంలో సూపర్‌వైజర్ కాత్యాయని నేతృత్వంలో సీడీపీవో నాగమణి అందజేసి అభినందించారు..అంతకు ముందుగా అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణంలో సీడీపీవోతో పాటు పలువురు మొక్కలను నాటారు.. మొక్కలను సంరక్షించుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్క అంగన్‌వాడీ కార్యకర్త కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు హెప్సి బారాణి, వరలక్ష్మి, లూసమ్మ, శైలజ, జ్యోతి, దేవి, నాగలక్ష్మి, నాగవేణి, లత, భీమలింగమ్మ, వెంకటమ్మ,మద్దమ్మ, తదితరులు పాల్గొన్నారు..

## ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుకు న్యాయవాదుల హర్షం

**ఆళ్లగడ్డ, జూన్ 14, ప్రభాతవార్త:** న్యాయవ్యవస్థ అధికారాలను ల్యాండ్ టైటిలింగ్ అధికారికి కట్టబెడుతూ భూ యజమానుల హక్కులను భంగం కలిగించే విధంగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామిని తన రెండవ సంతకంతో రద్దుచేసి న్యాయ వ్యవస్థ గౌరవాన్ని పెంచినందుకు శుక్రవారం ఆళ్లగడ్డ న్యాయవాదులు అడ్వకేట్స్ అసోసియేషన్ తరుపున కోర్టు అవరణలో స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా ఎన్నికైన భూమా అఖీల ప్రియకు ల్యాండ్ టైటిలింగ్ రద్దుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రమణయ్య, సెక్రెటరీ బి శివ ప్రసాద్‌రావు, పి సుబ్బరామిరెడ్డి, ఉపాధ్యక్షులు జి మధు, మురళీబాబు, ఖాజా వుశేన్, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు,నరసయ్య, రఘురామిరెడ్డి, సుదర్శన్, శ్రీనివాసులు, విజయ్, గురుస్వామి, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పట్ల హర్షం

**పత్తికొండ,జూన్ 14,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై సంతకం చేయడం పట్ల ఐఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి సురేంద్రకుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం న్యాయవాదులు,రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చి పతనమైందన్నారు. అటువంటి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ నూతనంగా ఎన్నికైన సిఎం చంద్రబాబు రద్దు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.

## అంకాళమ్మవారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్14,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించ బడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**ఆస్పరి,జూన్ 14,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని టిడిపి ప్రధాన కార్యదర్శి శేషాద్రి,నాయకులు నారాయణ, వెంకటేష్,ఈరన్న,శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో టిడిపి నాయకులు పులి ఆద్వర్యంలో టిడిపి జెండాను ఎగురవేసి సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన హామీలపై సంతకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు పేరుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి చేయాలంటే చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగస్వామి,తిక్కయ్య,రాముడు,నాగరాజు,సీతన్న తదితరులున్నారు.

## చిప్పగిరి మండల జడ్‌పిటిసిగా ఎమ్మెల్యే విరుపాక్షి రాజీనామా

**ఆలూరు,జూన్ 14,ప్రభాతవార్త :** చిప్పగిరి మండల జడ్‌పిటిసి పదవికి రాజీనామా చేసినట్లు ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు. శుక్రవారం కర్నూలులో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సృజనకు జడ్‌పిటిసి పదవికి రాజీనామా పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం వైకాపా పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసి



గెలుపొందడం వలన తన జడ్‌పిటిసి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. చిప్పగిరి మండలం నుండి తనను జడ్‌పిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతిఒక్కరికి ఎమ్మెల్యే విరుపాక్షి ధన్యవాదాలు తెలిపారు. ఈయన వెంట చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య,ఆస్పరి జడ్‌పిటిసి దొరబాబు,నాయకులు కిట్టు,ఓబులేష్,ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత విద్య

**ఆస్పరి,జూన్ 14,ప్రభాతవార్త :** తల్లిదండ్రులు లేని విద్యార్థిలకు ఉచిత విద్య అలాగే ఒకే కుటుంబంలో ముగ్గరు ఉంటే ఒకరికి ఉచిత విద్యను నారాయణ ప్రైమ్ స్కూల్‌లో అందిస్తున్నామని నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా సామాన్య విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన ఘనత నారాయణ ప్రైమ్ స్కూల్‌దేనన్నారు. గురుకుల,నవోదయ పోటీ పరీక్షలలో ఉత్తమ మార్కులు మరియు సీట్లు సాధించిన మా పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు. మా పాఠశాలలో కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు ద్వారా విద్య,గురుకుల,నవోదయకు ప్రత్యేక కోచింగ్ ఉదయం యోగా,క్రీడా వంటి వస్తువులు మా పాఠశాలలో ఉన్నాయని అలాగే దూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం,హాస్టల్ సౌకర్యం ఉందన్నారు. ఉపాధ్యాయ బృందం దీప్తి,చంద్రకళ,లావణ్య,వరలక్ష్మి, సౌమ్య,గాయత్రి, అంజనమ్మ,శ్రీదేవి,పద్మావతి,నిర్మల,ఈశ్వర్,బాలు,సంజన్న,నారాయణ తదితరులున్నారు.

## హర్షం వ్యక్తం చేసిన టి.డి.పి.నాయకులు

**వెలుగోడు,జూన్ 14,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన ఇచ్చిన హామీలను అమలు పరిచేందుకు అయిదు పథకాలపై సంతకలు చేయడం పట్ల వెలుగోడు మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు సంక్షేమ పథతకాలు అమలు చేయడం, అభివృద్ధి కార్యాక్రమాలు చేపట్టడం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలాం, ఎల్లాల కృష్ణుడు, హిదాయత్ ఆలిఖాన్,అమీర్‌పంజా, ఇంతియాజ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
)

## సంస్కృత విద్యాపీఠం విధ్యార్థులకు గోల్డ్ మెడల్

**:-ప్రత్యేకంగా అభినందించిన పీఠాధిపతి**

**మంత్రాలయం,జూన్ 14,ప్రభాతవార్త** :ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్కృత విద్యాపీఠం విధ్యార్థులు ద్వైతవేదాంతంలో గోల్డ్ మెడల్ సాధించారు.పిఎస్ రాఘవేంద్ర అనే విధ్యార్థి ద్వైతవేదా ంతంలో ఎంఎ పూర్తిచేసి కర్ణాటక సంససృ్కత విశ్వవిద్యాలయం వారిచే రెండు గోల్డ్ మెడళ్ళను సాధించారు.అదేవిధంగా కె.బాలసుబ్రహ్మణ్యం అనే విధ్యార్థి సంసృ్కతంలోని ద్వైతవేదాంతంలో బిఏపట్టా సాధించాడు.వీటితో పాటు విధ్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.ఇద్దరు విధ్యార్థులను శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు.శ్రీ రాఘవేంద్రస్వామి కృపతో మీరు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటూ అశీర్వదించారు.

## గోసంరక్షణ నిధికి దాత లక్ష విరాళం

**శ్రీశైలంప్రాజేక్టు,జూన్14,ప్రభాతవార్త**

శ్రీశైలదేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి విరాళంగా తెలంగాణా రా ష్ట్రం ఖమ్మం జిల్లా వాస్తవ్యులు మోతుకూరి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు గొసంరక్షణ నిధికి శుక్రవారంనాడు రూ.1,00,116/-లను విరాళంగా పర్యవేక్షకులు టి.హిమబిందు,ఎ.నాగరాజులకు విరాళమును అందజేసారు.కాగా విరాళం అందజేసిన దాతను దేవస్థానం తరుపున శేషవస్త్రాలతో సత్కరించి విరాళపు రశీదు,దృవపత్రం,లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## భూదాత జవ్వాజి సుంకన్నగౌడ్‌కు ఘన నివాళీలు

**నందికొట్కూరు,జూన్ 14,ప్రభాతవార్త:**

పట్టణ ప్రథమ పౌరుడు పట్టణాభివృద్ధికి భూదాత కీ.శే. జవ్వాజీ సుంకన్నగౌడ్ 58వ వర్ధంతి సంధర్భంగా అధికారులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళీలు అర్పించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి, జవ్వాజీ సుంకన్నగౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, శ్రీనవనంది పాఠశాల కరస్పాండెంట్ బి.శ్రీధర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ప్రదమ పౌరుడుగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరకుమార్‌గౌడ్, కిషోర్‌గౌడ్, అల్వాల బాలయ్య, తిక్కస్వామి, బజాజ్ రంగస్వామి, వి.రఘురాంమూర్తి, శోభారాణి, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు నిభంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్14,ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో వాహనాలు నడిపే ప్రవేటు డ్రైవర్లు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప ్పవు అని శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు వాహన చోదకులను హెచ్చరించారు.శుక్రవారంనాడు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆటో,జీపు డ్రైవర్స్‌తో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ క్రమంలోనే మధ్యం సేవించి వాహనం నడిపిన,అతి వేగంగా బండి నడిపిన,ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపిన,శ్రీశైలంకు వచ్చే భక్తుల వద్ద అధిక చార్జిలు వసూలు చేసిన,పరిమితి మించి వేగంగా బండి నడిపిన,వాహనంకు సంబందించిన అన్ని రికార్డు పత్రాలు లేకపోయిన శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు పోలీస్ వారు చేసిన సూచనలు గమనించాల్సిన అవసరం ఎంతైన ఉందని చెప్పారు.

## సంక్షేమ హాస్టల్‌లో ప్రతి విద్యార్థికి సీటు ఇచ్చి వసతి కల్పించాలి

**కర్నూలు విద్య, జూన్ 14, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టల్‌ల్లో ప్రతి విద్యార్థికి సీటు ఇచ్చి హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ చాల సంక్షేమ హాస్టల్స్ లో సరైన మౌలిక వసతులు లేక ప్రధానంగా మరుగుదొడ్లు, తాగునీటి సమస్య, విరిగిపోయిన డోర్‌లు, పాతబడిన భవనాలు వర్షం పడితే చాల భవనాలు కారుతాయని ప్రహారి గోడలు, డ్రైనేజీ సమస్యలు సంక్షేమ హాస్టళ్ళల్లో కొట్టుమిట్టాడుతున్నాయని గత ప్రభుత్వం వాటి పరిష్కారం విఫలమయిందని కొత్త ప్రభుత్వమైన ఈ సమస్యలను గుర్తించి సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించాలని కోరారు. ఈహాస్టళ్ళల్లో చదివే విద్యార్థులంతా పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు చదువుతారని విద్యార్థుల చదువుకు సమస్యలు అటంకం కాకుండా ప్రభుత్వం వెంటనే సంక్షేమ హాస్టళ్ళల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు అమర్, నగర నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## 20న అవుట్‌సోర్సింగ్ పనులకు టెండర్లు దాఖలు

**నంద్యాల విద్య, జూన్ 14, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో గల వివిధ డిపోల్లో అవుట్‌సోర్సింగ్ పనుల కోసం వాయిదా పడ్డ టెండర్లను ఈనెల 20న నిర్వహించనున్నట్లు ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి రజియా సుల్తానా తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు మోడల్ కోడ్ అఫ్ కండక్టు ఉన్నందున ఈఏడాది మార్చిలో జరపాల్సిన టెండర్లను వాయిదా వేసినట్లు తెలిపారు. టెండరు దారులు అవుట్‌సోర్సింగ్ పనులకు ఈనెల 20న జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయం నందు ఉంచబడిన టెండర్ బాక్స్‌లో ఉదయం 10.30 నుంచి 2 గంటల లోపు సీల్ టెండర్లను దాఖలు చేయాలని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు అందరు టెండరుదారుల సమక్షంలో ఓపెన్ చేస్తామని ప్రజారవాణాధికారి కార్యాలయ పర్సనల్ అఫీసరు సత్యనారాయణ సింగ్ తెలిపారు. ఈఅవకాశాన్ని టెండరుదారులు వినియోగించుకోవాలని సూచించారు.

## తల్లి దిన కూలీ కూతురు మెడిసిన్‌లో మెరిసిన వైనం

**బేతంచెర్ల ,జూన్ 14, ప్రభాతవార్త:** రెక్కాడితే కాని డొక్కడాని ఓ మహిళ దిన కూలీగా పనిచేస్తూ కూతురిని చదివించుకోవడంలో చూపిన శ్రద్ధతో మెడిసిన్‌లో కూతురు ప్రసన్న 521 మార్కులు సాధించి మెరిసింది. పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన తెలుగు మల్లేశ్వరి అనే మహిళ భర్త లేకపోవడంతో కుటుంబాన్ని పోషించుకునేందుకు పట్టణంలోని రంగు రాళ్ల పరిశ్రమలో దిన కూలీగా పనిచేస్తుంది. తనకున్న సంతానంలో ప్రసన్న అనే కూతురిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించి కళాశాల విద్య వరకు అష్టకష్టాలు పడి చదివించింది. ప్రసన్న సైతం తమ బతుకులను మార్చుకునేందుకు చదువొక్కటే మార్గమని పట్టుదలతో చదివింది. 2024లో జరిగిన నీట్ పరీక్షలో మెడిసిన్ విభాగం నందు 521 మార్కులు సాధించి పట్టుదల ఉంటే పేదరికం తలవంచకతప్పదని నిరూపిస్తూ మెడిసిన్ సీటు సాధించే విధంగా మార్కులు సాధించింది. పేద విద్యార్థినిని కౌన్సిలర్ ఆదిలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకుడు పోలూరు రాఘవరెడ్డి అభినందించడం జరిగింది. అలాగే విద్యార్థిని చదువు కోసం తమవంతు సహకారం అందిస్తామని వారన్నారు.

## క్రమశిక్షణతో కూడిన చదువులు చాలా అవసరం

**- హెచ్ఎం సిస్టర్ సుజానా**

**ఆదోనిలీగల్, జూన్14, ప్రభాతవార్త;** ప్రస్తుత సమాజంలో క్రమశిక్షనతో కూడిన చదువులు విద్యార్థులకు చాలా అవసరమని పట్టణంలోని మండిగిరిలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుజానా అన్నారు. శుక్రవారం ఆమె పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితం దేవుడిచ్చిన వరమని, దానిని సక్రమంగా క్రమశిక్షణతో సద్వినియోగం చేసుకొని బాగా చదివి, మంచి మార్కులు సంపాదించి బంగారు భవిష్యత్‌కు చేరుకోవాలన్నారు. ఈ యేడాది విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటి నుంచే కష్టపడి చదవాలన్నారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేయాల్సిన అవసరముందన్నారు. సబ్జెక్టులవారీగా ఎప్పటికప్పుడు ప్రాక్టీస్ చేస్తే పరీక్షల సమయానికల్లా సులభతరమవుతుందన్నారు. ఈరోజుల్లో విద్య అనేది తరగని ఆస్థి అని పేర్కొన్నారు. ఈ సమాజంలో మనం సంపాదించుకునే అన్ని ఆస్థులు పోవచ్చు కానీ ఒక్క విద్య అనేది మాత్రం మనిషికి తరగని ఆస్థిగా ఉంటుందన్న విషయానిన ప్రతి విద్యార్థి గుర్తించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఆళ్లగడ్డ, జూన్ 14, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ సిఐ రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం పట్టణ పోలీస్‌స్టేషన్ అవరణలో అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా గోవులను వధించకుండా బక్రీద్ పండుగను ప్రశాంతంగానిర్వహించుకోవాలన్నారు. ఇందుకు ఇతర మతాల వారు కూడ సహకరించాలన్నారు.అనంతరం ఎస్ఐ నగీనా మాట్లాడుతూ ఏదైనా అభ్యంతర కార్యక్రమాలు జరిగితే ప్రత్యక్షంగా గొడవలకు దిగకుండా సమస్యను మా దృష్టికి తీసుకురావాలన తద్వారా అందరికి న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ బాష, అల్లా బకాష్, శరీఫ్, సిమెంటు రసూల్, నబి రసూల్, హాఫీజ్ ఖాదర్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు వినోద్, అవోపా వెంకటసుబ్బయ్య, రామకృష్ణారెడ్డి, బద్రి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి లక్ష విరాళం

**బనగానపల్లెరూరల్ ,జూన్ 14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి వైఎస్సార్ కడప జిల్లా వాస్తవ్యులు చౌడం సదారమణ మరియు కుటుంబ సభ్యులు లక్ష రూపాయల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఇందులో ఆలయ అభివృద్ధి కొరకు రూ.75వేలు, అలాగే నిత్యన్నదాన సత్రానికి రూ.25వేలు నగదును ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ మేరకు దాత కుటుంబ సభ్యులచే ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తగు విధంగా సత్కరించి అమ్మవారి జ్ఞాపికను అందించి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాలు అందించారు.

## కర్నూలు జిల్లాకలెక్టర్‌చే అవార్డు అందుకున్న హెల్పింగ్‌హ్యాండ్స్

**- రక్తదాత దినోత్సవం సందర్భంగా అవార్డు,ప్రశంసా పత్రాల పంపిణీ..**

**వెల్దుర్తి,జూన్14,ప్రభాతవార్త**

జిల్లాకేంద్రమైన కర్నూలు రెడ్‌క్రాస్‌సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ఛైర్మెన్ డాక్టర్.గోవిందరెడ్డి అధ్యక్షతన రక్తదాతల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లాకలెక్టర్ జి.సృజన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రక్తదానానికి సహకరిస్తూ,రక్తదానం చేయించిన పలు స్వచ్ఛందసంస్థలకు అవార్డులు,ప్రశంసాపత్రాలు అందించారు.ఇందులో భాగంగా వెల్దుర్తికి చెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు పలు సేవాకార్యక్రమాలు చేస్తూ,రక్తదానం అవసరం అయిన వారికి తమ వంతుగా సహాయసహకారాలు అందించి రక్తదానానికి సహకరిస్తుండడంతో ఇతనికి జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా అవార్డు,ప్రశంసాపత్రాన్ని అందించారు. హరిసింహానాయుడుకు అవార్డు రావడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌సొసైటీ జిల్లా ట్రెజరర్ డాక్టర్.రఘునాథ్‌రెడ్డి,జిల్లా సెక్రటరీ కృష్ణుడు,వైద్యం రామానాయుడు,బలిజశ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కనకాద్రిపల్లె గ్రామంలో బట్టలషాపును దగ్ధం చేసిన విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, జూన్ 14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో గురువారం రాత్రి 11 గంటల సమయంలో గ్రామానికి చెందిన విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆయన అనుచరులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. వివరాల్లోకి వెళ్లితే విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణమూర్తి మీద డబ్బుల విషయమై కోర్టులో కేసు జరుగుతున్నట్లు తెలిపారు. గురువారం బట్టలషాపు యజమాని తాళాలు తీసుకొని పెట్రోల్ పోసి విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆయన కూమారుడు మరియు ముగ్గురు కలిసి షాపుకు పెట్రోల్ పోసి నిప ్పపెట్టారు. షాపు కాలిపోవుచుండగా కృష్ణమూర్తి కుమారుడు చూడడానికి వెళ్లగా అతన్ని కూడ పట్టుకొని మంటల్లో వేయమనగా కృష్ణమూర్తి కుమారుడు పోలీస్‌స్టేషన్ వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డిపై ఆయన కుమారుడు మరియు ముగ్గురిపై కేసు నమోదుచేసినట్లు సిఐ గోపినాథ్‌రెడ్డి తెలిపారు.

## సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

**:- ఏపి మోడల్ హాస్టల్స్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి**

**ఆలూరు,జూన్ 14,ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ విధానంపై విధులు నిర్వహిస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం అమలు అయ్యేవిధంగా చూడాలని ఏపి మోడల్ హాస్టల్స్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి అన్నారు. శుక్రవారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కొలువుదీరిన కొత్త ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం అంటూ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్సింగ్(అప్‌కోస్)ను ఏర్పాటు చేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల స్థితిగతులపై ఓ కమిటీని నియమించాలన్నారు. విద్యార్హత,సర్వీసులను పరిగణలోకి తీసుకుని రెగ్యులర్ చేయాలని కోరారు.

## పండ్లతోటల పెంపకంపై అవగాహన

**పత్తికొండ,జూన్ 14,ప్రభాతవార్త :** పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పండ్లు,పూల తోటల పెంపకంపై ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించినట్లు ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద అర్హత కలిగిన ప్రతి రైతుకు పండ్లు,పూల తోటలు పెంచుకోవచ్చన్నారు. జాబ్‌కార్డు కలిగి ఐదెకరాల లోపు భూమి కలిగిన రైతులు ఎవరైనా ఈ పథకం కింద పండ్లు,పూలతోటలు పెంచుకోవడానికి అర్హులన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసి జిలాన్,రత్నం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంత గ్రామంలో పట్టు సాధించిన టిడిపి మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న..!

**:- అరడజన్ మంది వైసిపి నాయకులు ఉన్నా టిడిపికే మెజార్టీ**
**:- మండలంలో చక్రం తిప్పిన రమాకాంత్‌రెడ్డి,ఈరన్న**



**పెద్దకడుబూరు,జూన్ 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామం గత ఐదేళ్లుగా వైసిపి పార్టీకి కంచుకోటగా మారింది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి బీటలు బారింది. ఇదే గ్రామానికి చెందిన గవిగట్టు ఈరన్న టిడిపి మండల కన్వినర్‌గా ఉండడంతో ఎలాగైనా ఇక్కడ వైసిపికి భారీ మెజార్టీ తీసుకురావాలని వైసిపి నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. గత 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి 271ఓట్ల మెజార్టీ రాగా గత సర్పంచ్,ఎంపిటిసి ఎన్నికల్లో కూడా వైసిపికి దాదాపు 500లకు పైగా మెజార్టీ వచ్చింది. 2024అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అదే హవా కొనసాగించాలని వైసిపి నాయకులు భావించారు. గ్రామంలో అరడజన్ మంది వైసిపి నాయకులు ఉన్నా ఒకేఒక్కడు టిడిపి మండల కన్వినర్ ఈరన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి మెజార్టీ తీసుకొచ్చారు. గత ఎన్నికల్లో వైసిపికి వచ్చిన మెజార్టీని క్రాస్ చేసి గ్రామంలో టిడిపి 121ఓట్ల మెజార్టీ తీసుకురావడంపై ఈరన్న పనితీరుపై గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి నాయకులు ఆర్బాటాలు తప్ప క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయకుండ ఎవరి స్వార్థం వారు చూసుకోవడం బట్టే ఇక్కడ వైసిపికి మెజార్టీ రాలేకపోయిందని పలువురు వైసిపి కార్యకర్తలు వాపోతున్నారు. ఎన్నికల్లో ప్రచారాల్లో నానా హంగామా చేసిన వైసిపి నాయకులు పోలింగ్ దగ్గర పడే కొద్ది ఓటర్లను వైసిపి పార్టీ వైపు తీసుకురావడంలో చేతులెత్తేశారని బలమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ గ్రామంపై వైసిపి యువనేత ప్రదీప్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నిధులు కూడా ఎక్కువ ఇచ్చిన గ్రామంలో పనిచేస్తున్న వైసిపి నాయకులు అందుకు తగ్గట్లు పనిచేయలేదని సొంత పార్టీలోనే కార్యకర్తలు విమర్శిస్తున్నారు. ఏదిఏమైనా టిడిపి మండల కన్వినర్ ఈరన్న పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఏమాత్రం వెనకడుగు వేయకుండ కార్యకర్తల్లో బలం నింపుతూ ముందుకెళ్లారు. మరో వైపు మండల కన్వినర్ హోదాలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డితో కలిసి మండలమంతా ప్రచారం చేస్తూనే సొంత గ్రామాన్ని చక్కదిద్దుకుని టిడిపి పార్టీకి సొంత ఇలాకాలో మెజార్టీ తీసుకొచ్చి సొంత గ్రామంతో పాటు మండలంలో పట్టు సాధించారని పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య,రోడ్లు,డ్రైనేజీ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,మండల కన్వినర్ గవిగట్టు ఈరన్న ఎన్నికల్లో గత అధికార పార్టీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ చక్రం తిప్పి గతంలో వైసిపికి మండలంలో వచ్చిన 10వేల మెజార్టీని గల్లంతు చేసి టిడిపికి పూర్వవైభవంగా తీసుకొచ్చారని మరీ ముఖ్యంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరులో కూడా దాదాపు 200మెజార్టీ టిడిపికి తీసుకొచ్చి రమాకాంత్‌రెడ్డి పైచేయి సాధించారు. దీంతో పలుగ్రామాల టిడిపి నాయకులు,కార్యకర్తలు పొగడ్తలతో అభినందనలు తెలుపుతున్నారు. భవిష్యత్తులో రాజకీయాలకు అతీతంగా మండలంలో అన్ని గ్రామాల అభివృద్ధికి సహాయ,సహకారాలు అందించాలని పలు గ్రామాల సర్పంచ్‌లు కోరుతున్నారు.

## బక్రీద్ వేడుకలను సామరస్యంగా జరుపుకోండి



**మాధవరం(మంత్రాలయం),జూన్ 14,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల ముస్లిం సోదరులు బక్రీద్‌వేడుకలను సామరస్యంగా జరుపుకోవాలని మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి అన్నారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముస్లిం సోదరులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పర్వదిన వేడుకల సందర్భంగా ఎవరు కూడా గొడవలు చేసుకోరాదన్నారు.గ్రామాల్లో అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవించాలన్నారు.కావున ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బందేనవాజ్,హెడ్ కానిస్టేబుల్ వీరేష్ సిబ్బంది వీరాంజినేయులు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆస్పరి మండలానికి సాగు,తాగునీరు అందించాలి



**ఆస్పరి,జూన్ 14,ప్రభాతవార్త :** వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చి మండలానికి సాగు,తాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల నాయకులు బాలకృష్ణ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఆస్పరి మండలం ప్రతి సంవత్సరం కరువు,కాటకాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామాలలో వేలాదిమంది ఉపాధి లేక వలసలు వెళుతున్నారన్నారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవడంతో వేదావతి నుండి వందలాది క్యూసెక్కుల నీరు వృధాగా తుంగభద్రలో కలుస్తున్నాయని తెలిపారు. నూతనంగా అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ ఆస్పరి మండలాన్ని వేదావతి ప్రాజెక్టులోకి చేర్చి మండలానికి సాగు,తాగునీరు అందించాలని కోరారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను 90శాతం సబ్సీడీతో అందించాలని నకిలీ పత్తి విత్తనాలను అరికట్టాలని రైతులకు సరిపడిన ఎరువులను సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు,మండల నాయకులు రంగస్వామి,మల్లేష్, రామాంజనేయులు,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి,ఇబ్రహీం,బంగి రామాంజనేయులు,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**దేవనకొండ,జూన్ 14,ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్ కుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈఓ-1 తిమ్మారెడ్డి,ఎంఈఓ-2 విజయ నిర్మలకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవనకొండ మండలంలో ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలకు అడ్డులేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కాకుండ యాజమాన్యాలే స్వయంగా ఫీజులను నిర్ణయించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రక్తం పీల్చే జలగల్లాగ వేధించి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగురంగుల కరపత్రాలతో విద్యార్థులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపచేసి మొదట ఒక ఫీజు చెప్పి పాఠశాలలో చేరాక ఇంకొక ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. మండలంలో పాఠశాలలకు ఆటస్థలాలు లేవని,కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. అలాగే మండలంలోని తెర్నేకల్,పి కోటకొండ,బి సెంటర్,ఎం కొట్టాల,దేవనకొండ గ్రామాల్లో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలు వెలిశాయని వాటిని తనిఖీలు చేయడంలో మండల విద్యాధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్,నాయకులు ఈశ్వర్,భరత్,సురేంద్ర,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు షీట్ రాయడంలో నియమ నిబంధనలు పాటించాలి
### -స్పష్టమైన అక్షరాలు ఉండాలి

**నంద్యాల విద్య, జూన్ 14, ప్రభాతవార్తః** పాఠశాలలు ప్రారంభించారు. ఒకపాఠశాల నుంచి మరో పాఠశాలకు వెళ్లాలంటే ఆ విద్యార్థికి రికార్డు షీట్, ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ కచ్చితంగా ఉండాలి. రాష్ట్రంలో ఏ జిల్లాలో అయినా రికార్డు పనిచేస్తుంది అయితే రాష్ట్రం దాటి వెళ్లాలంటే మాత్రం అధికారుల కౌంటర్ సైన్ కావాలి. రికార్డు షిట్ కానీ ట్రాన్స సర్టిఫికెట్ ఇచ్చే సమయంలో దానిపై ఎటువంటి కొట్టివేతలు లేకుండా చూడాలి. రికార్డుషీట్ మీద వైట్‌నర్ వాడరాదు. తప్పుపోయినట్లయితే దాన్ని కొట్టివేసి తిరిగి రాసి హెచ్‌ఎం సంతకం ఉండాలి. విద్యార్థిపేరును పూర్తిగా పెద్ద అక్షరాలతో ఇంగ్లీషులో రావాలి. విద్యార్థి కులం రాసే సమయంలో మతం, కులం, ఉప కులం రాయాలి. అనంతరం వరుస నంబరు కూడ రాయాలి. పుట్టిన తేదిన రాస్తు ఖచ్చితంగా పదాల్లో రాయాలి. రికార్డు షిట్‌లు రెండు రాయాలి. ఒకటి స్కూల్ కాఫీగాను, ఇంకోకటి విద్యార్థికి ఇవ్వాలి. ప్రభుత్వ పాఠశాల అయితే విద్యార్థులను దగ్గరలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులే 6వ తరగతిలో చేర్పించాలి. విద్యార్థికి రికార్డు షిట్‌ఇచ్చే సమయంలో తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వాల్సి ఉంటుంది. రికార్డు షిట్ ఇచ్చే సమయంలో అడ్మిషన్ రిజిష్టర్‌లో ఉన్న వివరాలు మాత్రమే నమోదు చేసి రికార్డు షీట్ ఇవ్వాలి. అడ్మిషన్ రిజిస్ట్రర్‌లో రికార్డుషీట్ ఇచ్చినట్లు నమోదు చేయాలి. పుట్టుమచ్చలు బయటకు కనిపించేవి మాత్రమే రాయాలి. ముఖం, మెడ, కాలిమెడమ, మోతిచేలో ఉన్నవి మాత్రమే రావాలి. రికార్డుషిట్‌పై వరుస నంబరు తప్పనిసరిగా రాయాలి. రికార్డుషీట్ బుక్కులు, ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ బుక్కును డిప్యూటి డిఈఓ కార్యాలయం నుంచి తెచ్చుకోవాలి. 1 నుంచి 5 తరగతి విద్యార్థులకు రికార్డు షిట్ ఇవ్వాల్సి ఉంటుంది. 6 నుంచి 10, ఇంటర్ విద్యార్థులకు ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఉన్నతాధికారులు అదేశాలు జారీచేశారు.

## ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు సన్మానం



**నందికొట్కూరు,జూన్ 14,ప్రభాతవార్త:** స్తానిక ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న కండెక్టర్లు మరియు డ్రైవర్లుగా పని చేస్తున్న ఆదర్శ ఉద్యోగులను గుర్తించి ఘనంగా సన్మానించి, నగదు బహుతులను అందజేశారు. శుక్రవారం డిపోలో జరిగిన ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు కండెక్టర్లలో ఏ.డి.నాయుడు 98.25, సరోజినిదేవి 92.93, బి.పి.శంకరయ్య 91.96 శాతం కలెక్షన్లు సాధించారని అలాగే డ్రైవర్లు కె.ఇస్మాయిల్‌మియ్య 5.65, కె.వి.స్వామి 5.85, ఎస్.యం.వలి 5.68 కె.యం.పి.యల్ సాధించారని డి.యం.తెలిపారు. మిగిలిన ఉద్యోగులు కూడ ఇలాంటి విజయాలు సాంధించి ఆర్టీసీకి మంచి పేరు తేవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షఫీ, సరోజమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

## వాల్మీకి ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని దిగ్విజయం చేయండి



**ఆలూరు,జూన్ 14,ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలోని ఈ నెల 16న (రేపు) శ్రీ మంగళాంజనేయస్వామి దేవాలయంలో జరుగు వాల్మీకి ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వాల్మీకి నాయకులు గిరయ్య,ఈరన్న, సుధాకర్,సురేష్,సూర్యనారాయణ,నాగరాజులు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు మరియు పాఠశాలలు ప్రారంభమైన దృష్ట్యా సభా వేదికను మార్చడం జరిగిందన్నారు. గత ఏడాది ఆదోని డివిజన్ స్థాయిలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమాన్ని ఆదోనిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఈ వాల్మీకి ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహించుటకు నిర్వహణ కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగిందన్నారు. కావున ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రతి మండలం నుండి ముగ్గురిని ఎన్నుకుని మొదటి,రెండు,మూడవ బహుమతులు ఇవ్వడం జరుగునని కావున జిల్లాస్థాయిలో ప్రతి మండలం నుండి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా హాజరై ఈ వాల్మీకి ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయిన విద్యార్థులు అధార్ సీడింగ్ చేయండి

**నంద్యాల విద్య, జూన్ 14, ప్రభాతవార్తః** జిల్లాలో గతంలో 2019 నుంచి 2022 సంవత్సరాల్లో నాలుగు సంవత్సరాల్లో నేషనల్ మీన్స కమ్ మెరిట్ స్కాలర్‌షిఫ్‌కు ఎంపిక కాబడిన విద్యార్థులు సాధారణ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేయనిచో స్కాలర్‌షిప్‌లు పడవని వెంటనే అనుసంధానం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈసంవత్సరం 9, 10, 11, 12 తరగతులు చదువుతూ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లో ఎంపికయిన అభ్యర్థులు స్కాలర్‌షిప్ జమకాని వారి వివరాలు ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ నందు ఉంచారని తెలిపారు. ఆ లిస్టులో పేరు ఉన్న ప్రతి విద్యార్థి తమ బ్యాంకు ఖాతాను అధార్‌కు అనుసంధానం చేయించుకుంటే డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ డిబిటి పథకం ద్వారా నగదు జమ అయ్యే అవకాశం ఉందన్నారు. అనుసంధానం చేసుకోకపోతే స్కాలర్‌షిప్ జమకాదని దానికి ఆ విద్యార్థి వారి తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని డిఈఓ సూచించారు.

## ఆర్టీఈ విద్యార్థుల నుండి అదనపు ఫీజుల వసూలును అరికట్టండి



**కర్నూలు విద్య, జూన్ 14, ప్రభాతవార్తః** జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య కోసం చేరిన విద్యార్థులను ప్రైవేట్ యాజమాన్యాలు అదనపు ఫీజుల పేరుతో వసూలును అరికట్టాలని పిడిఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. అనంతరం డిఈఓ కార్యాలయం నందు డిఈఓ శ్యాముల్ పాల్ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంలోని భాగంగా పేదవారికి అనాథ పిల్లలకి, హైచ్ఐవి, ట్రాన్స్ జండర్,వివిధ రకాల చెందిన వారికి ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచితంగా 25 శాతం సీట్లు ఇవ్వాలి. సుప్రీంకోర్టు అదేశాలు ఇచ్చారు. కానీ జిల్లాల్లో విద్యాసంస్థల యాజమాన్యాలు ముందుగా ఫీజులు కట్టాలిని అందులో ప్రభుత్వం వారికి ఇచ్చే ఫీజుల కంటే అదనంగా రూ.10 వేల నుండి రూ.20 వేలు ముందే ఫీజులు కట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారు. ఇదేం అడిగిన వారిని మా ఫీజులు కట్టలేరు కాబట్టి వేరేచోట చదువుకొండని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కొన్నిచోట్ల అయితే ఆర్టీఈ విద్యార్థులను వేరుగా కూర్చొబెట్టి విద్యను బోధిస్తున్నారు. ఇది తీవ్ర వివక్ష గురిచేస్తున్నారు. ఆర్టీఈ విద్యార్థులకు కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్రం నుండి 40 శాతం యాజమాన్యాలకు ఇస్తుంది కానీ వారు ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయించుకోకుండా తల్లిదండ్రుల మీద భారం మోపుతున్నారు. అదనపు ఫీజులను వసూలు చేస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు రాజు, రమేష్, తిరుపాలు, విజయ్, వెంకటేష్, గోపాల్, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలి



**నందికొట్కూరు,జూన్ 14,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రూ.600లు చెల్లించాలని సంఘం జిల్లా అధ్యక్షులు యం.నాగేశ్వర్‌రావు,సహాయ కార్యదర్శి పక్కీర్‌సాహెబ్ డిమాండ్ చేశారు.శుక్రవారం పొలంలో మొక్కజొన్న విత్తనాలు నాటుతున్న వ్యవసాయ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు దేశంలో 60శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారని వారిలో 14 కోట్లమంది వ్యవసాయ కార్మికులుగా ఉన్నారని, సేద్యం ప్రారంభం నుండి విత్తనాలు విత్తడం నాట్లు వేయడం వంటి పనులు చేస్తున్నారని కాని చాలిచాలని వేతనాలతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున కనీస వేతనం రూ.600లు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల పార్టీ టిడిపి



**పత్తికొండ,జూన్ 14,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీ అని రాయలసీమ జిల్లాల కురువ సంఘం అధ్యక్షులు ఏసి మునిస్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలో రామదాసు హోటల్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిసిలకు పెద్దపీట వేసిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెదేపా అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. ఎన్‌డిఏ కూటమి కేబినెట్‌లో కురువ సామాజిక వర్గానికి చెందిన ఎస్ సవితను బిసి సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. కురువ సామాజిక వర్గానికి చెందిన సవిత మంత్రిగా భాద్యతలు చేపట్టినందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ



**కర్నూలు రూరల్,జూన్ 14,ప్రభాతవార్త :** రాజ్‌కుమార్ ఫౌండేషన్ ఆద్వర్యంలో 18సం॥ల నుండి 45సం॥ల వయసు కలిగిన స్త్రీలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకురాలు బి రత్నకుమారి ఆద్వర్యంలో తెలిపారు. ఈ మేరకు సోమవారం కల్లూరు మండలంలోని చిన్నటేకూరు గ్రామంలో వారి స్వగృహం నందు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ల మీద నిలబడి స్వశక్తిగా బ్రతకడానికి ఈ కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గార్మెంట్స్ రంగంలో కూడా వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కూడా మహిళలకు రాజ్‌కుమార్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వీధికుక్కలు,కోతుల బెడదను నివారిస్తాం..
**:- సర్పంచ్ చలవాది రంగమ్మ**




**హోళగుంద,జూన్ 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుందలో వీధికుక్కలు,కోతుల బెడదను నివారిస్తామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,సర్పంచ్ తనయుడు పంపాపతి,ఈఓపిఆర్‌డి చంద్రమౌళేశ్వర్‌గౌడ్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ గ్రామంలోని కుక్కలు,కోతుల బెడద ఉందని తమకు ఫిర్యాదు రావడం జరిగిందన్నారు. వార్డుమెంబర్లు సుభాన్,అబ్దుల్ రహిమాన్,చిన్నమల్లయ్య, హమీద్,గ్రామస్తులు ఆదాం,రహంతుల్లా,ఎస్‌సి కాలనీ నాగప్ప తదితరుల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని తిరుపతి నుండి కుక్కలు,కోతులను పట్టుకెళ్లే వారిని పిలిపించి గురు,శుక్రవారాల్లో దాదాపు 180కిపైగా కుక్కలు,కోతులను పట్టుకుని హోళగుంద నుండి 40కి.మీల దూరంలో అడవి ప్రాంతంలో వదిలినట్లు తెలిపారు. గ్రామంలో వీధికుక్కల కాటుకు చిన్నారులు, పెద్దలు బలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఇటీవలే పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులు,గ్రామస్తులను దృష్టిలో ఉంచుకుని వీధికుక్కలను పట్టుకెళ్తున్నారన్నారు. కావున గ్రామస్తులు కూడా వీధికుక్కలు ఎక్కువగా ఉన్నచోట సర్పంచ్,పంచాయతీ కార్యదర్శిలకు కానీ చరవాణి ద్వారా లేదా పంచాయతీ కార్యాలయానికి వచ్చి చెప్పాలన్నారు. గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది,కుక్కలు పట్టేవారికి సహకరించాలని కోరారు.

## చంద్రబాబు పాలన మొదలైంది..!



**పెద్దకడుబూరు,జూన్ 14,ప్రభాతవార్త :** రాష్ట్రంలో టిడిపి పాలన మొదలైందని రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన రోజే చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఐదు పథకాలపై సంతకాలు చేయడం జరిగిందని అందుకు సంబంధించి జీఓలు కూడా అధికారులకు రిలీజ్ చేశారని ఇక రాష్ట్రంలో ప్రజలకు కష్టాలు తీరినట్లేనని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వైసిపి పార్టీని చూస్తే జాలేస్తుందని ఘోరంగా ఓడిపోవడంతో కనీసం స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు వేసిన ముసుగులను కూడా తొలగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అహంకార పూరితంగా చేసిన పాలన వల్లే నేడు వైసిపికి పరిస్థితి నెలకొందన్నారు. సిఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మెగా డిఎస్‌సి,పెన్షన్లు,అన్నాక్యాంటీన్లు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్,స్కిల్ డెవలప్‌మెంట్ తదితర వాటిపై సంతకాలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఐదేళ్లలో చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవా ఆంజనేయులు,బొగ్గుల భాష,ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



**పత్తికొండ,జూన్ 14,ప్రభాతవార్త :** ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు తామంతట తాము ముందుకొచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ఇలాంటి రక్తదాన శిబిరాలు మరెన్నో ఏర్పాటు చేసి రక్తహీనత ఉన్న వారికి రక్తం అందేలా చూడాలన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని ఆమె యువతకు తెలియజేశారు. ఇలాంటి మంచి పనులకు యువత ముందుండాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి జ్యూస్ అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆదినాగేష్,ఇర్ఫాన్,ఆసుపత్రి సిబ్బంది దేవయ్య, భూషయ్య ,కాశీం,భాస్కర్,జూటూరు హెచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హెబ్బటం పెద్దవంక చెరువుకు డ్యామేజ్



**హోళగుంద,జూన్ 14,ప్రభాతవార్త :** మండలంలోని హెబ్బటం పెద్దవంక చెరువుకు డ్యామేజ్ అయ్యింది. ఈ విషయం ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్ దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామ నాయకులు తెలిపారు. స్పందించిన వీరభద్రగౌడ్ వెంటనే అధికారులకు విషయం చేరవేసి చెరువు కట్ట దగ్గరకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించగా అధికారులు స్పందిస్తూ చెరువు కట్టను సందర్శించి మరమత్తులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యంకప్ప,ఈరన్న,పకీరప్ప,లక్ష్మయ్య,వన్నూరప్ప, అయ్యాళ్లప్ప, శీను,నరసన్న తదితరులున్నారు.

## రైతులు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలి

**దేవనకొండ,జూన్ 14,ప్రభాతవార్త :** దేవనకొండ సహకార సంఘం నందు సభ్యత్వం మరియు రుణం కలిగిన రైతులు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని సిఈఓ ఎన్ రహంతుల్లా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి రైతు పాస్‌బుక్,ఆధార్,పాన్‌కార్డు జిరాక్స్,రెండు ఫోటోలు తీసుకుని సంఘం కార్యాలయంలో అందించాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంఘములు కంప్యూటరీకరణ జరుగుతున్నందున సంఘం యొక్క రైతులకు సంబంధించిన ప్రోగ్రామ్స్ అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులందరు తమ జిరాక్స్ కాపీలను సంఘం కార్యాలయం నందు ఇవ్వాలని కోరారు.

## పండుగను ప్రశాంతంగా జరుపుకుందాం..



**ఆదోని,జూన్ 14,ప్రభాతవార్త :** బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకుందామని మున్సిపల్ కమీషనర్ రామచంద్రారెడ్డి,డిఎస్‌పి శివ నారాయణస్వామిలు అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ముస్లిం మత పెద్దలతో అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకుందామన్నారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగించకుండ పండుగ జరుపుకోవాలని అలాగే గోమాతలను తరలిస్తే చర్యలు తప్పవని ప్రత్యేక గోమాతకు చట్టం ఉందని గోవులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గోవులను తరలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే చెక్‌పోస్టులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోవును వధిస్తే కేసులు....



**ఆదోనిటౌన్, జూన్14, ప్రభాతవార్త;** తెలిసి తెలియక చిన్న పిల్లలు, పెద్దలు బక్రీద్ పండగ వచ్చిందని గోవధ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీయస్పీ శివనారాయణస్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశపు హాల్లో ఈనెల 17వ తేదీన జరగబోయే బక్రీద్ పండగపై పీస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీయస్పీ శివనారాయణ స్వామి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, ట్రైనీ డీయస్పీ ధీరజ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి మత ఘర్షణలకు తావివ్వరాదన్నారు. అనవసరంగా గొడవలు పడొద్దని సూచించారు. సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెడితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అన్నదమ్ముల్లా పట్టణంలో ఇరువర్గాలవారు కలిసిమెలిసి పండగను జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీఐలు తేజమూర్తి, గోపీ, నరసింహరాజు, నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు మధుసూదన్, శ్రీనివాసులు, పీరయ్య, ఎర్రిస్వామి, మత గురువులు, మతపెద్దలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి



**కొత్తపల్లి, జూన్14, ప్రభాతవార్త :** కొత్తపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తామని నందికొట్కూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ఆయన శుక్రవారం కొత్తపల్లి మండలంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన జరుగుతున్న సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ముందుగా అన్ని శాఖల అధికారులు గత మూడు నెలలుగా వారు సాధించిన అభివృద్ధిని వివరించారు. శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణంలో పొలాలు కోల్పోయామని ముసలిమడుగు గ్రామానికి పట్టాభూమి తక్కువగా ఉందని ఆ గ్రామ సర్పంచి జామిలాబీ కోరారు. నందికుంట గ్రామంలో చెంచు కుటుంబాలకు రహదారి సమస్య ఉందని ఆ గ్రామ ఎంపిటిసి సభ్యుడు బాలరాజు సభ దృష్టికి తెచ్చాడు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు మొదటగా ప్రచారం ఈ మండలం నుంచే ప్రారంభించామని మొదటి ప్రభుత్వ కార్యక్రమం ఇక్కడి నుంచే పాల్గొనన్నరు. ఈ మండాలానికి అధికారులు వచ్చేందుకు శిక్షలా భావిస్తున్నారని దానిన రూపుమాపి అభివృద్ధి పథంలో నడుపుతామన్నారు. శివపురం చెంచు గూడెంలో కొంత మంది చెంచులకు ఆధార్ కార్డులు లేక పథకాలు అందడంలేదని వారికి ముందుగాఆధార్ కార్డులు మంజూరు చేసేల చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ అధికారులకు సూచించారు. మారుమూల గ్రామాల్లో విద్య, వైద్యం పట్ల అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు.. శివపురం ఎద్దులేరు వాగుపై వంతేన నిర్మించేందుకు ఎస్టిమేశన్ తయారుచేయాలని, సమావేశానికి హాజరుకాని అధికారులపై అసంతృప్తి వ్యక్తంచేశారుఅధికారులు ప్రజాప్రతినిదులు సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్ బాబు, తాసీల్దార్ తిరుపతయ్య, జడ్పిటీసీ సభ్యులు సోముల సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సింగారం వెంకటరమణ మండల కో-అప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

## రక్తదాతలు సమాజానికి స్ఫూర్తిదాతలు




**కర్నూలు హాస్పిటల్, జూన్ 14, ప్రభాతవార్తః** రక్తదాతలు సమాజానికి సూ ఫ్రర్తిదాతలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతర కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రపంచ రక్తదాతల దినోత ్సవాన్ని పురష్కరించుకొని రక్తదాతలు సమాజానికి స్ఫూర్తిదాతలన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలోని ధన్వంతర సమావేశ మందిరంలో మానవతా రక్తదాతల సంఘం సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాత సమావేశంలో రక్తం యొక్క అవశ్యకత సర్జరీ చేసి డాక్టర్లకు అధికంగా తెలుసో ్తంది. 5 వేల గుండె అపరేషన్లుచేసిన తనకు రక్తదానం యొక్క అవశ్యకత ఎంత అన్నది తెలుసని అనేక సందర్భాల్లో రక్తదాత సహకారంతో అపరేషన్లు విజయవంతంగా నిర ్వహించడం జరిగిందన్నారు. మానవతా రక్తదాతల సంస్థ వారు మెమోంటో మరియు శాలువతో సత్కరించినట్లు తెలియజేశారు. మానవత రక్తదాతల సంస్థ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎందరికో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆసుపత్రిలో ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యానికి చాల మంచిందని రక్తదానం చేయడం దా ్వరా మనిషి చాల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మానవతా రక్తదాత సంస్థ వారు రక్తదానం చేసిన వారికి మెమోంటోలు, ప్రశంస పత్రాలతో సత్కరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి కర్నూలు డిఎంహెచ్ఓ డా.ప్రవీణ్‌కుమార్, అడిషనల్ డిఎంహెచ్ఓ డా.భాస్కర్, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ మరియు ఏఆర్ఎంఓ డా.వెంకటరమణ, విద్యాసంస ్థ అధినేత డా. కెవి సుబ్బారెడ్డి, 17వ వార్డు కార్పొరేటర్ పద్మలత, మానవతా రక్తదాతల సంస్థ కన్వీనర్ అమర్నాథ్‌రెడ్డి, రిటైర్డు (పోలీస్)డిప్యూటి సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, బ్లడ్ బ్యాంకు మెడికల్ అఫీసర్ డా.శ్రీదర్, అసుపత్రి అడ్మిని స్ట్రేషన్ డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై నో పార్కింగ్ బోర్డులు... - పట్టించుకోని పోలీస్ శాఖ




**నందా ్యల విద్య, జూన్ 14, ప్రభాతవార్తః** జిల్లా కేంద్రమైన నంద్యాలలో రోజు రోజుకు అక్రమణలు అధికం అవుతున్న మున్సిపల్ అధికారులు, పోలీస్‌శాఖ వారు పట్టించుకోని దాఖలాలు లేవు. శ్రీనివాససెంటర్‌లో నడిరోడ్డుపై నో పార్కింగ్ బోర్డు పెట్టారు. అసలే ఆ కాంప్లెక్స్‌కు అనుమతులు ఉన్నాయో లేదో మున్సిపల్ అధికారులే తెలపాలి. శ్రీనిధి హోటల్‌కు ఎదురుగా ఉన్న షాపులను బాడుగకు తీసుకున్న దుకాణాదారులు నడిరోడ్డుపై పార్కింగ్ బోర్డు పెట్టడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదేమని ప్రశ్నించిన ప్రజలకు దుకాణాదారులు మా ఇష్టం అనేవిధంగా వ ్యవహారించడం విశేషం. పట్టణంలో పట్టపగలు భారీవాహనాలు పట్టణంలోకి ప్రవేశిస్తున్నప్పటికి పోలీసులు చోద్యం చుస్తున్నారని అందోళన వ్యక్తం చేస్తున్నారు. గాంధీచౌక్‌లో భారీవాహనం ఒకటి అదుపుతప్పి హోటల్‌లోకి దూసుకుపోయింది. సమయానికి టీ తాగే వారు పక్కను తప్పుకోవడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. వారికి సంబంధించిన రెండు మోటార్ సైకిళ్ల డ్యామేజ్ అయ్యాయి. పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఆదోనిలో..మార్పు రావాలి..!



**ఆదోని, జూన్ 14, ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలు మార్పు కోసం నన్ను ఎమ్మెల్యేగా ఎంచుకున్నారని అందుకోసం ఆదోనిలో మార్పు రావాలని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పార్థసారథిని మున్సిపల్ కమీషనర్ రామచంద్రరెడ్డి, సిబ్బంది, రె వెన్యూ అధికారులు, మండల ప్రజా పరిషత్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, డిఎస్‌పి శివనారాయణస్వామి, సిఐలు, ఎస్ఐలు, ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చేస్తారనే ఉద్దేశ్యంతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని అందుకోసం అందరు అభివృద్ధికి సహకరించాలని అన్నారు. పట్టణం అభివృద్ధి చెందిందని ప్రజలే చెప్పాలని ఆ విధంగా అభివృద్ధి చేయాలని అందుకు మున్సిపల్ అధికారులు ఒక గంట ఆలస్యం పర్లేదు పనిచేసి సహకరించాలని అన్నారు.

## చంద్రబాబు పాంచ్ పటాకాతో ప్రజల జీవితాల్లో వెలుగు

:-మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం), జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలి సంతకం చేసిన ఐదు కార్యక్రమాలు(పాంచ్ పటాకా)తో రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న పార్టీ కార్యాలయంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా కార్యకర్తలు, నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు మెగా డిఎస్‌సిపై, సామాజిక పింఛన్‌లు పెంపుపై, ల్యాడ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్‌లు పునరుద్ధరణ, స్కిల్ సెన ్సస్ తదితర ఐదు కార్యక్రమాలపై మొదటి సంతకాలు చేశారన్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవి అలంకారము కాదు పదవికే అయన వన్నె

**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్తప్రతినిధి :** సమాజములో కొందరిక పదవి అలంకారము కాని ఈయన వల్ల అ పదవికే అలంకారము కానుంది అయన ఎవరో కాదండి అయనే రా ష్ట్రరోడ్డ భవనాలు, మౌళిక, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధ్దనరెడ్డి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి పార్టి బారీ విజయాన్ని చేజిక్కించకుని నాడు వైనాట 175 అనే నాయకులకు కేవలము 11 సీట్లకే పరిమితము చేయడము రాష్ట్ర చరిత్రలో ఈదే ప్రదమము. దీనికి తోడు నూతనంగా నంద్యాల జిల్లాగా ఏర్పాటు చేపిన పిదప మొదటి సారి జరిగిన ఎన్నిల్లో ఉన్న 7స్థానాలను అన్నింటిని క్లీన్ చిట్ చేసిన ఘనత తెలుగు దేశం పార్టి దక్కించుకుంది. గతంలో కర్నూలు జిల్లా సాదించి ఉండవచ్చు కాని నంద్యాల జిల్లాగా ఏర్పడిన పిదప ఇదే మొదటి పారి అలాంటి జిల్లాలో నవాబుల కోటలో మూడవ సారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి బారీ విజయాన్ని తన సొంతము చేసుకున్నారు. మొదటి సారిగా 2014లో విజయం సాదించారు. అనంతరము 2019లో ఓటమి చెందిన కూడా దానికి ఒక చాలెంజీగా తీసుకుని తన నియోజక వర్గంలోనే కాకుండా అదిష్టానము అదేశాల మేరకు ఏకంగా కొస్తా జిల్లాలోని రెండు జిల్లాలో అస్థవ్యస్థముగా ఉన్న నాయకత్వము చెక్కబెట్టి వారికి పార్టిపై ఒక నమ్మకమును కలిగ చేయడము కూడా సపలీకృతులు అయ్యారు, ఇలాంటి తరుణంలో జరిగిన ఎన్నికల్లో నవాబుల కోటలో వైసిపికి ఎదురులేదంటు ప్రచారము సాగిన కూడా తానేమితో చూపిస్తానంటు వెనుకంజ అనే పదాని తన డిస్టరీలో తుడిపి వేసి ముందుకుసాగిన విజయం తన సొంతము చేసుకున్నారు. అలాగే బిసికి మంత్రి పదవి వస్తుందని రాష్ట్రం వ్యాప్తగా చర్చకూడా సాగింది, అందుకు అనుగుణంగనే ముఖ్యమంత్రి బిసి పడ్డ శ్రమకు పలితము చూపిస్తు రోడ్డు భవనాలు, మౌళిక శాఖ మంత్రిగా బాద్యతలు అప్పిగించారు. దీనితో అ పదవి రావడముతో నియోజక వర్గం అంతటా పండుగ వాతావరనము కనిపిస్తుంది మంత్రిగా బాద్యతలుచేపట్టిన పిదప మొదటి సారిగా నవాబుల కోటలోకి వస్తుండగా 5మండలాల్లో ఉన్న ప్రతి ఇంట్లో పండుగ చేసుకుంటున్నారు. అందుకే అ పదవికి బిపి వన్నె తేనున్నారు.



## చంద్రబాబుతోనే.. రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

:- ఆలూరు తెదేపా ఇంచార్జ్ బి వీరభద్రగౌడ్



**ఆలూరు, జూన్ 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే.. రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని.. ఆలూరు తెదేపా ఇంచార్జ్ బి వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వీరభద్రగౌడ్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందచేస్తామన్నారు. మొదటి సంతకం డిఎస్‌సిపై పెట్టినందుకు డిఎస్‌సి అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పెన్షన్‌దారులకు రూ.3వేలు నుండి రూ.4వేలు పెంచినందుకు సంతోషం వ్యక్తం చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసినందుకు రైతన్నలు, అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ అమలు చేసినందుకు విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలోని కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రాము, రాము యాదవ్, సురేంద్ర, బిజెపి నాయకులు బసవరాజు, దేవేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్14, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే



**ఆదోని, జూన్ 14, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ను శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందచేసి నియోజకవర ్గంలోని సమస్యలను తెలియజేశారు.

## ఎమ్మెల్యే కోట్లకు మద్దిలేటిస్వామి జ్ఞాపికను అందించిన ఉపకమిషనర్ రామాంజనేయులు



**బేతంచెర్ల ,జూన్ 14, ప్రభాతవార్త:** డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డికి ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి జ్ఞాపికను దేవాదాయశాఖ ఉపకమిషనర్, ఆలయ ఈవో రామాంజనేయులు శుక్రవారం డోన్‌లో అందజేయడం జరిగింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో డోన్ ఎమ్మెల్యేగా కోట్ల జయసూర ్యప్రకాష్‌రెడ్డి విజయం సాధించడంతో మర్యాదపూర్వ కంగా కలిసినట్లు రామాంజనేయులు తెలిపారు. అలాగే శ్రీ మద్దిలేటి లక్ష్మినర సింహస్వామి దేవాలయాన్ని సందర్శించాలని ఎమ్మెల్యేను కోరినట్లు ఈవో తెలిపారు.

## రక్తదాన శిబిరాల నిర్వాహకులకు అవార్డులు ప్రదానం చేసిన కలెక్టర్



**బనగానపల్లె ,జూన్ 14, ప్రభాతవార్త:** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో రక్తదాన శిబిరాలను నిర్వహించే నిర్వాహకులకు కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన అవార్డులను ప్రదానం చేశారు. శుక్రవారం కర్నూలులో రెడ్‌క్రాస్ సొసైటీ వారు నిర్వహించిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన, కర్నూలు ప్రభుత్వాసుపత్రి డాక్టర్ ప్రభాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన నందన చక్రవర్తి సేవా సమితి సెక్రటరీ పి.బి.గణేష్ యాదవ్ కలెక్టర్ సృజన చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గణేష్ యాదవ్ శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతుల ఉత్సవాలు మరియు శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి పుట్టిన రోజు సంవత్సరానికి రెండు పర్యాయాలు గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తుంటారు. ఇందుకుగాను తాను కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు గణేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ సి.జి.గోవిందరెడ్డి, శ్రీనివాసులు, రఘునాథ్‌రెడ్డి, వనం మహేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 5 హామీల నేరవేర్పుపై శ్రీశైలంలో సంబరాలు




**శ్రీశైలంప్రాజెక్టు, జూన్14, ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల నేరవేర్పుపై మొదటి సారిగా 5 హామీల దస్త్రలపై సంతకాలు చేయడంపై నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలం మండలంలో తేదేపా, జనసేన, బిజేపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శ్రీశైలం మల్లన్న ఆలయం ముందు బాగం గంగాధర మండపం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యాలో అక్కడికి చేరుకోని తేదేపా పార్టి ఎన్నికల్లో విజయదుందబి మొగించినందుకు, ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నేరవేర్చే దిశగా పాలనను అరంబించడంపై కొబ్బరి కాయలు కొట్టి సంబరాలు చేసుకున్నారు. అదే విధంగా సుండిపెంటలో తేదేపా కార్యలయంలో పార్టి శ్రేణులు ముఖ్యమంత్రి చిత్రపటంకు పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా మండల తేదేపా నాయకులు విలేఖర్లతో మాట్లడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధిని కోరే నాయకుడు ఏపికి ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా ఏపి రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. ఈక్రమంలోనే శ్రీశైలం నియేజకవర్గం అబివృద్ధికి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఏంఎల్ఎగా నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఈ నియేజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తపరచడం జరుగుతుందని పేర్కన్నారు. ఈ ఐదు సంవత్సరాల పాలన రాష్ట్రంపై, శ్రీశైలం నియేజకవర్గంపై ఆ శ్రీశైలం మల్లన్నను ఆశీస్సులు మొండుగా ఉండాలని కోరుకోవడం జరుగుతుందని వెల్లడిపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం తేదేపా నాయకులు ఉండవల్లి శ్రీనివాసరెడి ్డ, జనసేన నాయకులు రౌతు అశోక్ కుమార్, బిజేపి నాయకులు మాయాలూరి వెంకటేశ్వర్లు, జుల్యానాయక్, సుండిపెంట నాయకులు అడుసుమల్లి సుబ్బారావు, జంకె రామసుబ్బారెడ్డి, నాగేళ్ల సురేష్, గాథం మల్లేష్, ఉమామహేశ్వరరావు, ఎ.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## నవాబుల కోటను తిరగ వ్రాసిన బిసి



**కోవెలకుంట్ల, జూన్ 14, ప్రభాతవార్త :** రాష్ట్ర చరిత్రలో నవాబుల కోట బిసి జనార్ధనరెడ్డి తిరగ వ్రాశారని కలుగోట్ల తెలుగు దేశం నాయకులు, మండల తెలుగు దేశం పార్టి ఉపాధ్యక్షులు గడ్డంనాగార్జునరెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, మౌళిక, పెట్టుబడుల శాఖ మంత్రిబిసి జనార్ధనరెడ్డి శుక్రవారము అమరావతిలో కలిపి గడ్డంనాగార్జునరెడ్డి శుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా అయన ప్రబాతవార్తతో పోన్‌లో మాట్లాడుతూ 1978 నుండి కోవెలకుంట్ల బనగానపల్లెకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోట లేదన్నారు. నాడు బివిసుబ్బారెడ్డి అనంతరము ఈనియోజక వర్గాల నుండి ఎంతో మంది ఎన్నికైన కూడా మంత్రి వర్గంలో స్థాయి దక్కించుకోలేదు కాని ముచ్చటగా మూడవ సారి పోటీ చేసి బారీ విజయాన్ని సొంతము చేసుకుని నేడు రోడ్డు భవనాలు, మౌలిక, పెట్టుబడుల శాఖ మంత్రిగా ఎంపికై చరిత్రను తిరగవ్రాశారని చెప్పారు.

## మైపర్‌లో వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే



**కర్నూలు విద్య, జూన్ 14, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులను కళాశాల డైరెక్టరు ఆదిమూలపు సతీష్ అభినందించడం జరిగింది. వివిధ సందర్భాలలో ఏవరికైనా బ్లడ్ అవసరమైనప్పుడు మైపర్ విద్యార్థులు స్వాతాహాగా ముందుకు వచ్చి అపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల వచ్చే ఉపయోగాలు అలాగే బ్లడ్ డోనేషన్ చేయడం అన్నది ప్రతిఒక్కరి విధి అని దాని యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం జరిగింది. ప్రతిఒక్కరు విధిగా బ్లడ్ డోనేషన్ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క మిత్రులు, బంధువులతో కూడ బ్లడ్ డోనేషన్ చేయించడం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేసినవారమవుతామనా ్నరు. యాక్సిడెంట్ అయిన సందర్భాల్లో తలసేమియా, ఇతర వ్యాధుల వారికి ఎంతో ఉపయోగపడుతుందని వక్తలు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమం మైపర్ ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్య క్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టరు డాక్టర్ స్టెల్లా సతీష్, ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ కష్టాన్ని గుర్తించి మంత్రిగా అవకాశం కల్పించడం సంతోషించదగ్గ విషయం



**బనగానపల్లెరూరల్ ,జూన్ 14, ప్రభాత వార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుని తెలుగుదేశం పార్టీ రా ష్ట్రంలో అభివృద్ధి చెందడానికి, అధికారంలోకి రావడానికి అహర్నిశలు కష్టపడిన బీసీ జనార్దన్‌రెడ్డి కష్టాన్ని నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌లు గుర్తించి రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా నియమించడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీ నందా ్యల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అన్నారు. శు క్రవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక టంగుటూరి శీనయ ్య కార్యాలయం నందు టీడీపీ కార్యకర్తలు, బీసీ కుటుంబ అభిమానులతో కలిసి శీనయ్య అధ్యక్షతన కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా బీసీ జనార్దన్‌రెడ్డిని నియమించడం చాలా సంతోషకరమైన విషయమని టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి జనం గుండెల్లో జనార్దన్‌రెడ్డిగా, బీసీ కుటుంబం అంటేనే బనగానపల్లె నియోజకవర్గ ప్రజలని భావించి ప్రజలే నా జీవితం వారే సమాజ అభివృద్ధి నా ధ్యేయంగా బీసీ జనార్దన్‌రెడ్డి పనిచేస్తున్నారని అలాగే ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి, ఆయన సోదరుడు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమాన్ని కోరుకునే కుటుంబం కావడంతోనే తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు బీసీ జనార్ధన్‌రెడ్డిని గుర్తించి తమ కేబినెట్‌లో మంత్రి పదవిని ఇవ్వడం ఇందుకు నిదర్శనమని టంగుటూరి శీనయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ నాగేంద్రారెడ్డి, బత్తుల భాస్కర్‌రెడ్డి, ఆర్.సి.నాగిరెడ్డి, అబ్దుల్ ఖాదర్, టీచర్ నాగరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కాసుల జంగంశెట్టి, బచ్చు భాస్కర్, వంకధార ప్రసాద్, హోటల్ యల్లయ్య, దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.